

# మనం

చిత్తూరు | తిరుపతి

శనివారం 5, జూన్ 2025

6 పేజీలు




# పోరాడిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు



**కలెక్టర్ నరేంద్ర పాడల్, డిఆర్ఓ కె.మోహన్ కుమాం**

(చిత్తూరు, జూలై 04 మనం న్యూస్): గిరిజనుల అభివృద్ధికి మన్యం అల్లూరి సీతారామరాజు చేసిన కృషి మారువలేనిదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని పాత గ్రీవెన్స్ హాల్ నందు అల్లూరి సీతారా మరాజు జయంతి కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడల్, డిఆర్ఓ కె.మోహన్ కుమార్, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1897 జూలై 4న సూర్యనారాయణమ్మ, వెంకటరామరాజు దంపతులకు జన్మించిన అల్లూరి సీతారామరాజు చిన్ననాటి నుంచే దైవభక్తి, దానగుణం, నాయకత్వ లక్షణాలతో విలక్షణమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉన్నారన్నారు. నిత్యం ధ్యానం, పూజలతో జీవనశైలి కొనసాగిం చిన ఆయన, స్వాతంత్ర్య సమరయోధుడిగా అవతరించారని తెలిపారు. గిరిజన తెగ కాని వీరుడు మన్యం ప్రాంత గిరిజనుల కష్టాలు, సమస్యలను చూసి చలించి బ్రిటీష్ వారితో పోరాడి మన్యం ప్రాంత ప్రజల గుండెల్లో దైర్య సాహసాలను నింపారన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ వారితో పోరాడి అతి చిన్న వయసులోనే వీర మరణం పొందారన్నారు. అల్లూరి సీతారామ రాజు సేవలను గుర్తించేలా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం లోని ఒక జిల్లాకు అల్లూరి సీతారామ రాజు పేరు పెట్టడం జరిగిందన్నారు. అల్లూరి సీతారామరాజు జీవత చరిత్రను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని పోరాట పటిమతో లక్ష్యాలను సాధించాలన్నారు. ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారా మరాజు జిల్లాలో జన్మించడం తన అదృష్టంగా భావిస్తున్నానని, అల్లూరి సీతారామ రాజు పేరు వింటే ప్రతి ఒక్కరికీ అతని దైర్య సాహసాలు గుర్తుకు రావాలని, కష్టాలు, ఇబ్బందులు ఉన్న సమయం లో మన్యం వీరుడిని స్మృతికి తెచ్చుకుని ధైర్యంగా సమస్యలను ఎదుర్కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో సి పి ఓ శ్రీనివాస రావు, జిల్లా బి సి సంక్షేమ అధికారి రాబబాణీ బాష, ఏ ఓ వాసుదేవన్, తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది..

**వీడియో సమావేశంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు.**

(చిత్తూరు,జూలై4,మనం న్యూస్) : ప్రజలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని.. సమాజంలో అట్టడుగున ఉన్నవారిని అభివృద్ధి చేయడానికి మార్గదర్శులు ముందుకు రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 అమలపై శుక్రవారం సాయంత్రం అమరావతి నుండి వీడియో సమావేశం నిర్వహించారు. ఈ వీడియో సమావేశానికి ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చిత్తూరు నగరపాలక సంస్థ నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ సమాజంలోని టాప్ టెన్ లో ఉన్న మార్గదర్శులు.. బాటమ్ లో ఉన్న 20 బంగారు కుటుంబాలను అన్ని రకాలుగా ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి కృషి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమంపై అధికారులు పక్కాగా యాక్షన్ ప్లాన్ రెడీ చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ రవికుమార్ నాయుడు, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, నియోజకవర్గ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రైతే.. దేశానికి వెన్నెముక.. అన్నదాతను కాపాడుకోవాలి

**సాంకేతికత- ప్రాచీన పద్ధతులను అనుసరించాలి**

**వ్యవసాయానికి పూర్వ వైభవం తీసుకురావాలి**

**సేంద్రియ ఎరువులను వినియోగించాలి**

**నాణ్యమైన దిగుబడిన సాధించాలి**

**అప్పుడే రైతుకు గిట్టుబాటు ధర లభిస్తుందన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ**

**రైతన్నలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న రాస్- కృషి విజ్ఞాన కేంద్రం సేవలను అభినందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు**



రేణిగుంట : మారుతున్న కాలానుగుణంగా వ్యవసాయం సంక్షోభానికి గురువుతోందని, ఈ నేపథ్యంలో దేశానికి వెన్నెముక ఆయన రైతును కాపాడుకోవాల్సి సామాజిక బాధ్యత తమ అందరి పై ఉందన్న కర్తవ్యాన్ని గుర్తు చేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. సాంకేతికత-ప్రాచీన పద్ధతులను అనుసరించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవడం పై దృష్టి పెట్టాలని ఆయన అన్నదాతలకు సూచించారు. ఆధునిక యుగంలో కూడా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే అధునాతన పద్ధతుల పై అవగాహన కల్పిస్తూ రైతులను చైతన్య పరుస్తున్న రాస్ -కృషి విజ్ఞాన కేంద్రం సేవలను ఎంపీ ఈ సందర్భంగా కొనియాడారు.

భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, భారతీయ ఉద్యాన పరిశోధన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రేణిగుంట మండలం, కరకంబాడి పంచాయతీ, వనస్థలి సమీపంలోని రాస్-కృషి విజ్ఞాన కేంద్రంలో ఖరీఫ్ పంటలకు సంబంధించి., రైతులకు శిక్షణ.., ఇన్ పుట్స్ పంపిణీ.., షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక అనే అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

అంతకుముందు రాస్- కృషి విజ్ఞాన కేంద్రానికి చేరుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళకు..,రాజ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటరత్నం, అసోసియేట్ డైరెక్టర్ సుమతి, రాసు సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు, ప్రోగ్రెసివ్ ఫార్మర్ నాగేశ్వరరాజు.., రాసు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు రాజశేఖర్ నాయుడు, ప్రోగ్రెసివ్ ఫార్మర్ కొండ యాదవ్, కెవికె సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం రాస్- కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన ఎన్జీరంగా విగ్రహానికి చిత్తూరు ఎంపీ, కెవికె అధికారులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. తరువాత రాస్ కృషి విజ్ఞాన కేంద్రం పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కె వి కె శాస్త్రవేత్తలు అనుసరిస్తున్న వ్యవసాయ అధునాతన పద్ధతులు, పరిశోధనలకు సంబంధించిన వివరాలను రాస్-కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు వివరించారు. అంతేకాకుండా రాస్-కృషి విజ్ఞాన కేంద్రంలో వేసిన పంటలు.., ఆయుర్వేద మొక్కల పనితీరును, చెరకు, మామిడి, వేరుశనగ, పౌల్ట్రీ విషయంలో అనుసరిస్తున్న విధానాలు, అధిక దిగుబడులు సాధించడం ఎలా అన్న అంశాలను కూలంకుషంగా ఎంపీకి వివరించారు. కెవికె శాస్త్రవేత్తలు చేస్తున్న పరిశోధనల పై చిత్తూరు పార్లమెంటు సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. తర్వాత నిర్వహించిన అవగాహన సదస్సులో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ..నవీన యుగంలో వ్యవసాయం కష్టతరంగా మారిందన్నారు. అధునాతన పద్ధతులను అనుసరించి వ్యవసాయం చేస్తున్నా.., ప్రకృతి వైపరీత్యాలు కన్నెర్ర చేయడంతో రైతు తీవ్రంగా నష్టపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. దిగుబడి లాభసాటిగా ఉన్నా.., పంటకు మద్దతు ధర లభించక.. వ్యవసాయం భారంగా మారిందన్నారు. అన్నదాతలకు ప్రభుత్వం అండగా నిలిచినా.., సంక్షోభం నుంచి వ్యవసాయాన్ని గట్టెక్కించలేక పోతుందన్నారు. ఈ నేపథ్యంలో రైతన్నలు సాంకేతిక ప్రాచీన పద్ధతులను అనుసరించి, వ్యవసాయానికి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. సేంద్రీయ ఎరువులను వినియోగించి నాణ్యమైన దిగుబడులను సాధించాలని చిత్తూరు ఎంపీ అన్నదాతలకు సూచించారు. అప్పుడే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని తెలియజేశారు. అవగాహన సదస్సులో భాగంగా రైతులకు వ్యవసాయ పనిముట్లను ఎంపీ అందజేశారు. రైతుకు వెన్నుదన్నుగా నిలుస్తున్న రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సేవలను ఆయన కొనియాడారు. ఈ అవగాహన సదస్సులో కెవికె అధికారులతో పాటు టిడిపి చిత్తూరు జిల్లా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, తెలుగు రైతు అధ్యక్షులు నాగేశ్వరరావు, కెవికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## అమరజీవి అల్లూరి ఘనంగా 128వ జయంతి వేడుకలు

**సీతారామరాజు గొప్ప స్వతంత్ర సమరయోధుడు**

తిరుపతి, జూలై 4 : సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని భారతదేశంలో గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుల్లో అల్లూరి సీతారామరాజు గొప్ప యోధుడిని, క్షత్రియ జాతి గర్వించదగ్గ వీరుడని, సాయుధ పోరాట ధీరుడని, మన్యం వీరుడని, స్వాతంత్ర్య సమరానికి అగ్నిజ్వాల అంటించిన అల్లూరిని ప్రతి భారతీయుడు స్మరించుకోవాలని తిరుపతికి చెందిన క్షత్రియ సోదరులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం స్థానిక న్యూ బాలాజీ కాలనీలోని మేక్ మై బేబీ జీనియస్ స్కూల్ సమావేశ మందిరంలో స్వర్గీయ అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు క్షత్రియ సోదరులు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, స్వాతంత్ర సంగ్రామంలో ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అల్లూరి జయంతి ని జాతీయ పండుగగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని నగర పరిధిలో ఏర్పాటు చేయాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి నెల చివరి ఆదివారం నగర పరిధిలో క్షత్రియ సోదరులు సమావేశాన్ని నిర్వహించి క్షత్రియుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక రాజులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదిగేందుకు ప్రణాళికలు రూపొందించి అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని తీర్మానించారు. ఈ జయంతి వేడుకల్లో క్షత్రియ సోదరులు రుక్మాంగదరాజు, నవీన్ రాజు, గిరి రాజు, శంకర్ రాజు, మణి రాజు, మాధవ రాజు, బంగారు రాజు, శేఖర్ రాజు, వెంకటేశ్వర్లు రాజు, ప్రసాద్ రాజు, అరుణ, నీరజ, అశ్విని, వెంకట మునిరాజు, రఘు వర్మ, ఉమా శంకర్ రాజు, బాలకృష్ణ, రమేష్ రాజు, వేణుగోపాల్ రాజు, సుకుమార్ రాజు, సాయి కృష్ణమరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్‌కి

# ఒక సంవత్సరం ఇంటర్న్ షిప్ తో పర్మనెంట్ రిజిస్ట్రేషన్ ఇవ్వాలి

**ఆప్నా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి. ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసులు**

మదనపల్లె, జూలై 4,మనం న్యూస్: గత సంవత్సర కాలంగా ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ న్యాయబద్ధంగా మిగతా రాష్ట్రాల లాగా ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంపిన్జేటరీ సర్టిఫికెట్స్ ఉన్న ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ కీ ఒక సంవత్సరం ఇంటర్న్ షిప్ తో పర్మనెంట్ రిజిస్ట్రేషన్ ఇవ్వాలని కోరుతున్నప్పటికీ ఇది న్యాయబద్ధమైనప్పటికీ వారికి పర్మనెంట్ రిజిస్ట్రేషన్ ఇవ్వకపోవడాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హెూమ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ లు తీవ్రంగా ఖండించారు. దేశంలో ఉండే అన్ని రాష్ట్రాలలో ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ కు కంపెంజేటరీ సర్టిఫికెట్లు ఉన్నట్లయితే ఒక సంవత్సరం మాత్రమే ఇంటర్ షిప్ ఇచ్చి అది పూర్తి అయిన వెంటనే ఆ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ ద్వారా వారికి పెర్మనెంట్ రిజిస్ట్రేషన్ ఇస్తున్నారు. ఒక్క ఆంధ్ర ప్రదేశ్ లో మాత్రమే ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ద్వారా పర్మనెంట్ రిజిస్ట్రేషన్ పొందాలంటే, వారిని రెండు మూడు సంవత్సరాలు ఇంటర్న్ షిప్ చేయాలని ఆర్డర్స్ పాస్ చేస్తున్నారు. మన దేశంలో ప్రైవేట్ మెడికల్ కాలేజస్ లో వైద్య విద్యను అభ్యసించాలంటే కోట్ల రూపాయల వ్యయంతో కూడుకున్నదైనందువల్ల, చాలామంది పేద మధ్యతరగతికి దిగువన ఉన్నవాళ్లు విదేశాలకు వెళ్లి తమ వైద్య విద్యను పూర్తి చేసుకుని ఎంతో ఆశతో ఎంతో ఉత్సాహంతో వైద్య విద్యలో ముందుకు వెళ్లాలని గంపెడు ఆశతో స్వదేశానికి తిరిగి వచ్చి వాళ్లు ఎక్కడైతే చదివారో ఆ కాలేజీ ఇచ్చినటువంటి రికగ్నైజ్డ్ డిగ్రీ సర్టిఫికెట్లను తీసుకొని ఇండియాకు వచ్చి, భారతదేశంలో ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ యొక్క వైద్య విద్యా పరిజ్ఞానాన్ని నిర్ధారిస్తూ, భారతదేశంలో నిర్వహించే క్వాలిఫైయింగ్ ఎగ్జామ్ పాస్ అయినప్పటికీ వారికి పర్మనెంట్ రిజిస్ట్రేషన్ ఇయ్యకపోవడాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హెూమ్ అసోసియేషన్ తప్పుపడుతోంది. వాళ్లను ఎటువంటి జీతాలు లేకుండా రెండు మూడు సంవత్సరాలు అన్యాయంగా గాడిద చాకిరీ చేయాలని అనడం చాలా దారుణం. ఇటీవలే మెడికల్ కౌన్సిల్ చైర్మన్ కూడా వారి కోరిక న్యాయబద్ధమైనదే అని, వారి న్యాయబద్ధమైన కోరిక ప్రకారం వారికి దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పర్మనెంట్ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ మొదలుపెట్టామని తెలియజేసినప్పటికీ ఆ నిర్ణయం అమలులోకి రాకపోవడం వల్ల విసిగి వేసారి చెందిన దీనావస్థలో ఉన్న ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ తమ న్యాయవద్దమైన డిమాండ్ నెరవేర్చాలని కోరుతూ శాంతియుతంగా మెడికల్ కౌన్సిల్ దగ్గరికి వెళ్తే అత్యంత దారుణంగా దేశమంతా జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్న రోజు అమ్మాయిలని కూడా చూడకుండా అరెస్టు చేసి లారీలలో స్టేషన్కు తరలించడం చాలా దారుణమని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హెూమ్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తున్నది. నిన్న రెండోసారి ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ను అరెస్టు చేస్తున్నటువంటి తీరు వీడియోలలో చూస్తే నిజంగా మనం ఏ సమాజంలో ఉన్నాము?, ఆధునిక సభ్య సమాజంలో కూడా మహిళా డాక్టర్ల పట్ల ఇంత దారుణమైనటువంటి ప్రవర్తన ఉండడం చాలా బాధాకరం. మహిళ ఫారిన్ గ్రాడ్యుయేషన్



ఎంతో కష్టపడి వైద్య విద్యను పూర్తి చేసుకొని కోటి ఆశలతో ఆంధ్రప్రదేశ్ కు తిరిగి వచ్చిన మహిళా డాక్టర్లను జుట్టు పట్టుకొని ఈడ్చుడం అనేది నిజంగా సభ్య సమాజం తలదించుకునేటటువంటి పరిస్థితి. అరెస్టు సమయంలో మహిళా డాక్టర్లను జుట్టు పట్టుకుని ఈడ్చుడం అనేది ఒక అనాగరిక చర్య అని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హెూమ్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోంది. ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ల న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హెూమ్ అసోసియేషన్ పూర్తిగా మద్దతు తెలుపుతోంది. పేద పేద మరియు మధ్యతరగతి కి దిగువన ఉన్న ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్లు మరియు వారి తల్లిదండ్రులు అప్పులు చేసి వైద్య విద్యను పూర్తి చేశారు. ఈ అప్పుల బాధను భరించలేక ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ల తల్లిదండ్రులు ఈ అవమానాన్ని భరించలేక వారిని మెడికల్ గ్రాడ్యుయేట్లు ఆత్మహత్య చేసుకోవడమే శరణ్యం అంటూ రోదిస్తున్న సమయంలో వారు ఆత్మహత్యలు చేసుకోక ముందే సంబంధిత అధికారులు ఏపీ మెడికల్ కౌన్సిల్ ప్రభుత్వము స్పందించి వెంటనే వారి న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించి వారికి పర్మనెంట్ రిజిస్ట్రేషన్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హెూమ్స్ అసోసియేషన్ ...డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి స్టేట్ ప్రెసిడెంట్ ఆప్నా ...డాక్టర్ శ్రీనివాస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ అప్నా(ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హెూమ్ అసోసియేషన్)డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా మోహనరంగా జయంతి.



శ్రీకాళహస్తి, జులై 04,మనం న్యూస్. పట్టణం లోని వంగవీటి మోహన రంగా సర్కిల్ వద్ద వంగవీటి రాధా రంగ మిత్రమండలి అధ్యక్షులు సిద్దులు గారి ప్రసాద్, శ్రీకాళహస్తి బలిజ సోదరులు ఆధ్వర్యంలో వంగవీటి మోహన్ రంగా జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం నిర్వహించారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోలా గోవర్ధన్, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ డివి నారాయణ, అంజూరు వెంకటేష్ బాబు, సిద్దులు గారి జయబాబు, బలిజ సంఘం అధ్యక్షులు ఉప్పు కృష్ణయ్య, బలిజ సంఘం కార్యక్రమాలు నిర్వహణ అధ్యక్షులు పూల కృష్ణమూర్తి, పూడి రవి, చిలుకా గోపి, పగడాల రాజు, చింతామణి పాండు, కంటా ఉదయ్ కుమార్, సూరగాలి రమేష్, సూర సురేష్, సాధన మున్నా రాయల్,బుల్లెట్ జయశ్యామ్, చక్రాల మురళి, శ్రీపురం సుధాకర్,ఉత్తరాది శరవణ కుమార్, వల్లం గోపి, చిరంజీవులు, మగరాల గణేష్, అంజూరు కృష్ణ, వేలూరు రమేష్, అంజూరు వెంకీ, గంగాధరం, జనార్దన, బాలాజీ, మధుర సతీష్, కంద్రిగ భాస్కర్, పసుపులేటి నవీన్, దుమ్ము రాయల్, కటికం చందు, మున్నా రాయల్, రవి, ఢిల్లీ రాయల్, రవి రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన సద్వినియోగం చేసుకోండి

2 లో

# సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికీ టిడిపి కార్యక్రమం

**చంద్రగిరి నియోజకవర్గం, మంగళం పంచాయితీలో నిర్వహించిన చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రగిరి ఎమ్మెల్యే శ్రీ పులివర్తి నాని గారు**



చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ మండలం, ఉమ్మడి మంగళం పంచాయతీ, శేషాద్రి నగర్లో సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారు ప్రారంభించారు. ముందుగా మంగళం పంచాయితీ, శేషాద్రి నగరకు విచ్చేసిన ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే నాని గారికి తిరుపతి అర్బన్ , రూరల్ మండలాలకు చెందిన తెలుగు తమ్ముళ్లు, మహిళలు ,నాయకులు, కార్యకర్తలు. ప్రజలు ఘన స్వాగతం పలికారు.

పంచాయతీలో ఇంటింటికి వెళ్లిన చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు, చంద్రగిరి ఎమ్మెల్యే శ్రీ పులివర్తి నాని గారు..సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి సంబంధించిన ముఖ్య ఉద్దేశ్యాన్ని..,తిరుపతి రూరల్ మండలంలో ప్రజా సంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు , సూపర్ సిక్స్ పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ.., వాటిని ప్రజానికం ఏమేరకు సద్వినియోగం చేసుకుంటుందో...,అన్న వివరాలను తెలుసుకుంటూ.. స్థానికంగా నెలకొన్న సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను సావధానంగా వింటూ.. కొన్ని సమస్యలకు అక్కడిక్కడే పరిష్కార మార్గాన్ని చూపుతూ..ముదుకు సాగారు. అదేసమయంలో సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంచడంతో పాటు ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజానికానికి వివరించారు. అంతేకాకుండా ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రతి ఇంట్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు ఎంపీ, ఎమ్మెల్యేలు.. గత వైసిపి ప్రభుత్వం బాధ్యతా సాహిత్యంగా వ్యవహరించడం వల్లే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని.., దాని నుంచి బయట పడేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న కృషి ఎనలేదన్నారు. పి4 విధానాన్ని రాష్ట్రలో ప్రవేశ పెట్టి పేదలను ఆదుకునే దిశగా కూటమి ప్రభుత్వం ముందుగు సాగుతోందని స్థానిక ప్రజలకు తెలియజేసారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా చూస్తూ.., రాష్ట్ర రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలనే దృఢం సంకల్పంతో ఎన్డిఏ సర్కారు పనిచేస్తోందని వారు తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని, నిరుపేద లేని సమాజ స్థాపనే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి లక్ష్యమనీ ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

### సుపరిపాలనకు తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో

# పాల్గొని సమస్యలకు తక్షణ పరిష్కారం అందించిన ముక్కా రూపానంద రెడ్డి



పుల్లంపేట జులై 05 మనం న్యూస్: రైల్వే కోడూరు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన సుపరిపాలనకు తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట మండలం లో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ మేరకు అనుసరించిన షెడ్యూల్ ప్రకారం గ్రామాలను సందర్శించారు అనంతయ్యగారిపల్లి గ్రామంలో కార్యక్రమం ప్రారంభమై అనంతరం పీవీజీ పల్లి పంచాయతీ రామసముద్రం యూవీ అగ్రహారం కోనయ్యగారిపల్లి కొత్తపేట రాచపల్లి దొండ్లోపల్లి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పరిపాలనలో సాధించిన విజయాలు ప్రజలకు వివరించారు ప్రజల సమస్యలపై స్పందించిన ఆయన కొన్ని సమస్యలను అక్కడే పరిష్కరించారు ఈ నేపథ్యంలో గ్రామస్తులు రూపానంద రెడ్డి గారి చొరవకు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ఇదంతా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం మీ సమస్యలు ప్రత్యక్షంగా విని పరిష్కరించేందుకు ఇదొక గొప్ప వేదిక, అని తెలిపారు

ఈ కార్యక్రమానికి ప్రజలు విశేషంగా స్పందించారు గ్రామస్తులు తమ సమస్యలను స్వయంగా తెలియజేసే అవకాశం కలిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు మరి ముఖ్యంగా ఈ కార్యక్రమానికి తెలుగింటి మహిళల నుంచి విశేష ఆదరణ లభిస్తుంది ఈ కార్యక్రమంలో మండల నేతలు కార్యకర్తలు అభిమానులు ప్రజలు మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి చిరునామా కూటమి ఏడాది పాలన

**మంత్రి రాంప్రసాద్ రెడ్డి చొరవతో రాయచోటి నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలకు తగిన గుర్తింపు**

**పార్టీ మరింత బలోపేతం చేయాలి. సంస్థాగత ఎన్నికల సమావేశంలో పరిశీలకులు పఠాన్ ఖాదర్ ఖాన్...**





రాయచోటి, జూలై 4,మనం న్యూస్: నియోజకవర్గంలో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంస్థాగత ఎన్నికలు., లిసుపరిపాలన తొలి అడుగులిలో భాగంగా రాయచోటి పరిశీలకుడు, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాయచోటి నియోజవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఆరు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ బలోపేతం, మరియు రాయచోటి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యం గురించి చర్చించారు. కూటమి ప్రభుత్వం ప్రజల్లో అభివృద్ధిని తీసుకెళ్ళి, తెలుగుదేశం పార్టీని ప్రజల హృదయాల్లో నిలిపేలా కృషి చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. పార్టీ నిర్వహిస్తున్న సుపరిపాలన వార్షిక కార్యక్రమం భాగంగా జరిగింది. అన్ని సామాజిక వర్గాలకు వర్గాలకతీతంగా అందుబాటులో ఉండే పార్టీగా తెలుగుదేశం పార్టీ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులు వెంగళరావు, మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి, గాజుల ఖాదర్ భాష, ఆనంద రెడ్డి, సురేంద్ర యాదవ్, రెడ్డి శేఖర్, అయూబ్ బాషా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన సద్వినియోగం చేసుకోండి

**కలెక్టర్ సుమిత్ కుమార్**



(చిత్తూరు జూలై 4 ,మనం న్యూస్):– ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ తెలిపారు. శుక్రవారం టాటా ఏఐజి ఇన్సూరెన్స్ కర్నూలు, చిత్తూరు జిల్లాల క్లస్టర్ మేనేజర్ సాగర్ జిల్లా కలెక్టర్ ను కలిసి పంటల బీమా పథకం ఖరీఫ్ 2025 ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పోస్టర్లను కలెక్టర్ చే ఆవిష్కరించారు. అనంతరం క్లస్టర్ మేనేజర్ సాగర్ మీడియాతో మాట్లాడుతూ తుఫాను, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయిన, వాతావరణ అంశాల ఆధారంగా సంభవించిన నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయంలో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న రైతులకు ఈ పథకంలో చేరడానికి అర్హులన్నారు. బీమా చేసిన మొత్తానికి రెండు శాతం, వాణిజ్య పంటలకు ఐదు శాతం, వార్షిక ప్రీమియం రైతు చెల్లించిన మిగిలిన మొత్తాన్ని బీమా కంపెనీలకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చెల్లిస్తాయన్నారు. చిత్తూరు జిల్లాలో వరి42 వేలు, రాగి కి 17 వేలు, కందులకు 20వేలు ఒక ఎకరానికి బీమా సౌకర్యం ఉంటుందని తెలిపారు. వరి కి 840 రూపాయలు 2020 ఆగస్టు 15 లోపు, రాగులు 170 , కందులు 400 రూపాయలు జూలై 31 లోపు చెల్లించాలన్నారు. బ్యాంకుల ద్వారా పంట రుణం తీసుకున్న రైతులకు రుణం పొందిన సందర్భంలో చెల్లిస్తారన్నారు. అదేవిధంగా రుణం తీసుకొని వారు పోస్ట్ ఆఫీస్, మీసేవ, సి ఎస్ ఎస్ సెంటర్, సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్, వారి వద్ద సంబంధిత పత్రాలను అందించి ఆన్లైన్ ద్వారా పంట బీమా నమోదు చేసుకోవచ్చన్నారు. ఇతర వివరాలకు రైతు సేవ కేంద్రాలు మండల వ్యవసాయ అధికారులు ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు. అదేవిధంగా ఇతర వివరాలకు క్లస్టర్ మేనేజర్ సాగర్ ను 9059634144 నెంబర్ ను సంప్రదించలన్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా టి. ధనంజయ, డివిజనల్ కోఆర్డినేటర్ టి. పెద్దన్న పాల్గొన్నారు.

# సరైన సమయంలో సాయం నిరంతర మార్గనిర్దేశనం

**పేదరికంపై యుద్ధం చేయాలి చరిత్ర సృష్టించాలి**

**ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవడానికి పీ4 అద్భుతమైన వేదిక**

**పీ4 లోగోను ఖరారు చేసిన ముఖ్యమంత్రి**

**సీఎం నేతృత్వంలో స్వర్ణాంధ్ర-పీ4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం**



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న మంత్రులు ప్రజా ప్రతినిధులు జిల్లా మండల స్థాయి అధికారులుఅమరావతి, జులై 4 మనం న్యూస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న పీ4 విధానంపై కీలక అడుగులు పడ్డాయి. స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగింది రాష్ట్ర సచివాలయం నుంచి నిర్వహించిన ఈ జనరల్ బాడీ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా ప్రతినిధులు జిల్లా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు పీ–4 పథకం సమర్థవంతంగా అమలుకు రెండు కమిటీలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు రాష్ట్ర స్థాయిలో ఎగ్జిక్యూటివ్ కమిటీ అడ్వైజరీ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు అలాగే జిల్లా నియోజకవర్గం స్థాయిలో పీ4 ఛాప్టర్లు ఏర్పాటుకు జనరల్ బాడీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు ఆయా కమిటీల్లో స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ సహా ఇన్చార్జ్ మంత్రులు ప్రజా ప్రతినిధులు రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ స్థాయి అధికారులు సభ్యులుగా ఉంటారు పీ4 స్ఫూర్తిని చాటేలా రూపొందించిన లోగోను ముఖ్యమంత్రి ఖరారు చేశారు ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులకు అధికారులకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు

**పీ4 స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లండి**

"పేదల బతుకుల్లో వెలుగును నింపేలా పీ4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది పీ4 స్ఫూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి పేదలు ధనికుల మధ్య అంతరాలు తగ్గించేలా పీ4 విధానం అమలు చేస్తున్నాం గతంలో జన్మభూమి అని పిలుపు ఇస్తే మంచి స్పందన వచ్చింది ఇప్పుడు పీ4 అంటున్నాం మంచి స్పందన వస్తోంది ఆగస్టు 15వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను లక్ష మంది మార్గదర్శులను గుర్తించేలా లక్ష్యంగా పెట్టుకుని పని చేయాలి ఇక పీ4 బంగారు కుటుంబాలకు చేయూతనిచ్చే మార్గదర్శులు పాత్రపై మరింత క్లారిటీకి రావాలి బంగారు కుటుంబాలు అన్ని అంశాల్లో సాధికారత సాధించేలా వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేలా మార్గదర్శులు గైడ్ చేస్తూ ఉండాలి అవసరమైన సమయంలో సాయంతోపాటు నిరంతర మార్గనిర్దేశనం చేసేలా మార్గదర్శులు ఉండాలి కొందరు మార్గదర్శులు ఒక్కసారి ఆర్థిక సాయం చేస్తే సరిపోతుందేమోనని భావిస్తున్నారు ఇలాంటి వారి సాయాన్ని పీ4 వేదికగా పేదలకు అందించేందుకు ప్రభుత్వం సిద్ధమే. కానీ దత్తత తీసుకున్న పేద కుటుంబాలకు నిరంతరం గైడెన్స్ ఇచ్చే మార్గదర్శులను గుర్తించండి వివిధ నియోజకవర్గాల పరిధిలో ఉండే ఎన్ఆర్ఐలు వివిధ పరిశ్రమలు ధనవంతులు ఎవరో గమనించాలి వివిధ రూపాల్లో పేదలకు సేవలు అందించే వారిని గుర్తించండి ఇలాంటి వారిని పీ4 వేదిక మీదకు తీసుకురావాలి అని ముఖ్యమంత్రి చెప్పారుసంకల్పం తీసుకుందాం... పేదరికం లేని సమాజం స్థాపిద్దాం.. పేదరికం లేని సమాజాన్ని స్థాపించడమే లక్ష్యంగా పని చేయాలి పీ4 విధానం ద్వారా రాష్ట్రంలో 2029 నాటికి పేదరికాన్ని రూపుమాపాలి ఇలా చేయాలంటే మామూలు విషయం కాదు పేదరికంపై యుద్ధం చేయాలి అప్పుడే చరిత్ర సృష్టించగలం దీనికి సంకల్పం తీసుకోవాలి సంకల్పం తీసుకుంటే ఎంతటి అసాధ్యాన్నైనా సుసాధ్యం చేయవచ్చు మారుతున్న పరిణామాలను గమనించాలి ఒకప్పుడు పీపీపీ మోడల్ అన్నాం ఇప్పుడు వీజీఎఫ్ అనే కొత్త విధానం వచ్చింది వీటిని అందిపుచ్చుకుంటే రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది అదే విధంగా గతంలో జన్మభూమి ద్వారా సమాజానికి సేవ చేయాలనే విధానాన్ని అందిపుచ్చుకున్నాం గ్రామాల్లో పట్టణాల్లో పెద్ద ఎత్తున ఆస్తులను సృష్టించుకున్నాం.

# మొహరం పండుగ ను ప్రశాంతంగా జరుపుకోండి

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు.**

**అందరూ సోదరభావంతో మెలగాలి: జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు**



మదనపల్లె, జూలై 4,మనం న్యూస్: మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు శుక్రవారం ఓ ప్రకటనలో జిల్లా ప్రజలకు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలుంటాయన్నారు. గ్రామ పెద్దలు, చిన్న, పెద్ద తేడా లేకుండా ఉత్తేజభరితంగా జరుపుకునే ఈ వేడుకలలో అల్లర్లకు తావుండరాదన్నారు అందరూ సోదరభావంతో మెలగాలని సూచించారు. జిల్లాలో మొహరం పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిసే విధంగా సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.చట్ట విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.మొహరం వేడుకలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

# స్వర్ణ ఆంధ్రా 2047 కార్యక్రమం అరవ శ్రీధర్ అధ్యక్షతన తొలి సమావేశం




రైల్వే కోడూరు జులై 04 మనం న్యూస్: ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ అధ్యక్షతన, "స్వర్ణ ఆంధ్రా 2047" పథకానికి సంబంధించిన మొదటి సమావేశం ఈరోజు కోడూరు ఎంపీడీఓ కార్యాలయంలో విజయవంతంగా నిర్వహించబడింది ఈ సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి ముఖ్యమైన అంశాలపై చర్చించబడింది ప్రాంతీయ ప్రగతికి మార్గసూచిగా నిలిచే ఈ కార్యక్రమం 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించబడిందిఈ సమావేశానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మండల స్థాయి అధికారులు మరియు పలు శాఖల ప్రతినిధులు హాజరై తమ సూచనలు అభిప్రాయాలను వ్యక్తపరిచారు కోడూరు నియోజకవర్గం లో సాగుతున్న ప్రాజెక్టుల పురోగతి భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాలపై సమగ్రంగా చర్చ జరగింది ఈ సందర్భంగా అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది ఈ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని తెలిపారు.

# కుప్పం డిపో నందు ధర్నా కార్యక్రమం లో ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు



కుప్పం జూలై 4 మనం న్యూస్: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కుప్పం డిపో నందు ధర్నా కార్యక్రం లో పాల్గొన్న డిపో అధ్యక్షులు ఏ వేలు గారి ఆద్వర్యంలో పాల్గొన్న కమిటీ నాయకులు డిపో కార్యదర్శి, కరుణాకరన్ , జంప నూరు శ్రీనివాసులు , . భాస్కర్ , బి జె కుమార్ ,ఆర్ నాగరాజన్ , ఎల్ ఎం కుమార్ ,, మురళి, మధు, టి.హరి బాబు, హరీష్ , కంట్రోలర్ కొండపల్లి భాషా , డ్రైవర్ మున్నా మరియు గ్యారేజి నందు గ్యారేజి కార్యదర్శి సురేష్, రాజేష్, కె ఎం.కుమార్, పి .నవీన్, కె జి ఎఫ్ రవి, శేఖర్, మరియు అధిక సంఖ్యలో పాల్గొని ఎంప్లాయీస్ యూనియన్ ధర్నాను విజయవంతం చేశారు

# పీ4పై జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్




(చిత్తూరు, జూలై 4మనం న్యూస్):–పీ4పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి పీ4పై జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు.. చిత్తూరు కలెక్టర్ లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ట్రైనింగ్ కలెక్టర్ నరేంద్ర పాడల్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మామిడికి గిట్టుబాటు ధర లేదని చెట్లు నరికి వేస్తున్న రైతు



పూతలపట్టు జూలై 4 (మనం న్యూస్): మామిడి పంటకు ఇప్పట్లో గిట్టుబాటు ధర రాదు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో ఆవేదన చెందిన ఒక రైతు తన పొలంలో నాటిన మామిడి చెట్లను నరికి వేసినాడు సంబంధించిన వివరాల మేరకు పూతలపట్టు మండలం వేపనపల్లి గ్రామానికి చెందిన వి సుధాకర్ తనకున్న మామిడి చెట్లను శుక్రవారం నరికి వేసినాడు మామిడికి డిమాండ్ లేకపోవడంతో ఎనిమిది సంవత్సరాల క్రితం తన పొలంలో మామిడి చెట్లు నాటినాడు అతను ఆవేదనకు లోని సుమారు 100 మామిడి చెట్లనునరికి వేసిన సంఘటన వేపన పల్లెలో శుక్రవారం జరిగింది జిల్లాలో ఇప్పట్లో మామిడి రైతులకు సమస్యల గ్రహణం వీడేలా కనిపించడం లేదని ఆయన ఆవేదనకు లోనయ్యారు ఇలాంటి పరిస్థితి ఏ రైతుకు కూడా ఇలాంటి కష్టం ఎదుర్కోకూడదని ఆయన అన్నారు ఇప్పటికైనా రైతులకు న్యాయం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు

# సుపరిపాలానలో తొలి అడుగుకు విశేష స్పందన.



చౌడేపల్లి జూలై 4 మనం న్యూస్: కూటమి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగుకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది నియోజక వర్గ ఇన్చార్జ్ వర్యులు చల్లారామచంద్ర రెడ్డి ఆదేశాలు మేరకు రమేష్ రెడ్డి అధ్యక్షతన ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా శుక్రవారం దిగువపల్లి పంచాయతీ , పక్షిరాజ పురం లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు పతి రాజు హరి రాయల్ నాయకులు రామకృష్ణ బోయకొండ శివ గణేశ్ మంజు కార్తిక్ ఆదినారాయణ నాగరాజ్ రెడ్డి మునిరత్నం వి గణేష్ ప్రహ్లేద్ కార్య కర్తలు పాల్గొన్నారు

# అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడైనా మామిడి రైతులకు రాయితీ ఇచ్చారా?

**రెచ్చగొట్టేందుకే పైకాపా పర్యటనలు..**

**దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వలేని విధంగా ఏపీలో మామిడి రైతులకు కిలో రూ.4 రాయితీ ఇస్తున్నాం**

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



(చిత్తూరు,జూలై4 మన్ న్యూస్) : 2019-24 మధ్య అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వం మామిడి రైతులకు ఎప్పుడైనా రాయితీ ఇచ్చిందా అని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ప్రశ్నించారు. శుక్రవారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో మేయర్ ఎస్ అముద, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. మామిడి రైతులపై దొంగ ప్రేమతో వైకాపా అధినేత చిత్తూరు పర్యటనకు వస్తున్నారని.. అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోని వైకాపా ప్రభుత్వం, నాయకులు ప్రస్తుతం మామిడి రైతులపై రాజకీయం చేయడం సిగ్గుచేటని ఎమ్మెల్యే విమర్శించారు. జిల్లాలో ఏటా 2.5 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి ఉత్పత్తి జరుగుతుందని.. కానీ ఈ సంవత్సరం ఏకంగా 6.5 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరగడం, ఇదే సమయంలో పశ్చిమ ఆసియాలో నెల కన్నా యుద్ధ పరిస్థితుల కారణంగా పల్ప్ ఎగుమతులపై గణనీయ ప్రభావం చూపిందన్నారు. ఈ పరిస్థితుల్లో మామిడి రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో.. ఫ్యాక్టరీలో కిలో రూ.8 కచ్చితంగా ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం రూ.4 రాయితీగా ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులకు రాయితీ ఇవ్వలేదని, కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాత్రమే రైతుల కోసం రాయితీ ప్రకటించారన్నారు. మామిడి రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో ఎమ్మెల్యేలు, కలెక్టర్ కలిసి పలు దఫాలుగా ఫ్యాక్టరీ యజమానులతో చర్చించడం జరిగిందని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ.8 కచ్చితంగా అమలు చేయాలని స్పష్టంగా చెప్పామన్నారు. కానీ జిల్లాలో అధిక భాగం జ్యూస్ ఫ్యాక్టరీలను వైకాపా నాయకులు తమ గుప్పెట్లో పెట్టుకుని కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. వైకాపా నాయకులు సిండికేట్ గా ఏర్పడి రాంపుల్లో తక్కువ ధరకే మామిడి కొనుగోలు చేస్తున్నారని, నిందలు మాత్రం కూటమి ప్రభుత్వంపై వేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో రైతులను పరామర్శించే పేరుతో ఇప్పటికే రెండు చోట్ల నానా హంగామా చేశారని.. తాజాగా చిత్తూరులో మామిడి రైతులను పరామర్శించే నెపంతో వైకాపా రాజకీయ కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. పక్కనున్న కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో రైతులు ఏపీలో కూటమి ప్రభుత్వం ప్రకటించిన రూ.4 రాయితీపై సంతోషం వ్యక్తం చేస్తున్నారని.. కానీ రాష్ట్రంలోని వైకాపా వారు మాత్రం రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మామిడి రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో ఇటీవల కుప్పం పర్యటనలోనూ ముఖ్యమంత్రి గారు మామిడి రైతులు, అధికారులు, పల్ప్ ఫ్యాక్టరీల ప్రతినిధులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరను కచ్చితంగా అమలు చేయాలని, ఇదే సమయంలో పల్ప్ పై ఫ్యాక్టరీ యజమానులు కోరిన విధంగా జీఎస్టీ తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామన్నారు. మామిడి రైతులకు ప్రత్యేక గిట్టుబాటు ధర లభించేలా శాశ్వత పరిష్కారం కోసం ఆలోచిస్తున్నారని చెప్పారు. విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, తెదేపా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ పాల్గొన్నారు.

## పలకరిస్తూ.. యోగక్షేమాలు అడుగుతూ...

# ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరులో మూడవ రోజు "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి మీ ఎమ్మెల్యే" కార్యక్రమం**





(చిత్తూరు , జూలై4 మనం న్యూస్):- వీధిలో ప్రతి ఇంటికి వెళ్లి.. ఎలా ఉన్నారు అని పలకరిస్తూ.. కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడుగుతూ ముందుకు సాగుతున్నారు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్. "సుపరిపాలనలో %ఎర్రీ% తొలి అడుగు ఇంటింటికి మీ ఎమ్మెల్యే" కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు శుక్రవారం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి చిత్తూరు నగర పాలక సంస్థలో 7, 8, 9, 10 వార్డు పరిధిలో కొంగారెడ్డిపల్లి మెయిన్ స్ట్రీట్, కుమార్ నగర్ కాలనీ, గాంధీనగర్ గాంధీ, ఎన్.బి.కాలనీలో ఇంటింటికి వెళ్లి కూటమి ఏడాది పాలనలో సాధించిన విజయాలను, చేపట్టిన అభివృద్ధి పనులను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. వెళ్లిన ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలువలు, రోడ్లు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. పింఛన్లు అందుతున్నాయా? తల్లికి వందనం వచ్చిందా? నీటి సరఫరా సక్రమంగా జరుగుతుందా? కరెంటు సమస్యలు ఏమీ లేవు కదా అంటూ ఆరా తీశారు. కొంగారెడ్డిపల్లి మెయిన్ స్ట్రీట్ లో అంగన్వాడీ కేంద్రానికి బీరువా ఇస్తామన్నారు. కుమార్ నగర్ కాలనీలో జ్యోతి అనే దివ్యాంగురాలు ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి మాట్లాడారు. మరో గృహంలో ఓ చిన్నారి చేత నారా అని అక్షరాలు దిద్దించారు . వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో మురుగునీటి కాలువ నిర్మాణానికి సత్వరం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, క్లస్టర్, డివిజన్ ఇన్చార్జులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఎక్కడపడితే చెత్త వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించండి

**కమిషనర్ ఎన్.మౌర్య**





నగరంలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని, మరోసారి చెత్త వేయకుండా నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలోని మూడవ వార్డులోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. చెత్త కుప్పలు ఉండడాన్ని చూసి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెల్లవారు జామున, రాత్రుల్లో కవర్లలో చెత్త వేస్తున్నారని సిబ్బంది కమిషనర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో చెత్త కుప్పలు ఉన్నాయని, డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయాలని ఎక్కువ పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. అధికారులు , సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండి రోడలపైన, కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పలు ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రంగా ఉంచేలా చూడాలని, పన్నులు విధించాలని అన్నారు. వర్షపు నీరు, మురుగునీరు రోడ్లపైకి రాకుండా వెళ్లేలా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. భవన నిర్మాణ వ్యర్థాలను సంబంధిత వారితో మాట్లాడి తూకివాకం ప్లాంట్ కు తరలించాలని అన్నారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి. ఈ లు లలిత, శిల్ప, ఏసిపి బాలాజి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, తదితరులు ఉన్నారు.

**ఓపెన్ ఫోరమ్ లో వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించండి.**

పట్టణ ప్రణాళిక విభాగం నిర్వహించే ఓపెన్ ఫోరమ్ లో ప్రజల నుండి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక ఆధ్వర్యంలో ఓపెన్ ఫోరం కార్యక్రమం నిర్వహించారు. ఖాదీ కాలని మాస్టర్ ప్లాన్ రోడ్డు లో ఇండ్లు కోల్పోయిన బాధితులు కమిషనర్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం పట్టణ ప్రణాళిక విభాగం నిర్వహించే ఓపెన్ ఫోరం కార్యక్రమంలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఖాదీ కాలనిలో ఇండ్లు కోల్పోయిన వారికి నిబంధనల మేరకు న్యాయం చేస్తామని అన్నారు. భవన నిర్మాణాలకు పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు లేనిదే నిర్మాణాలు సాగించకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో అనుమతులు లేకుండా యాడ్ ఏజెన్సీలు ఏర్పాటు చేస్తే జరిమానాలు విధించాలని అన్నారు. యాడ్ ఏజెన్సీల బకాయిల వసూళ్లు పై దృష్టి సారించాలని అన్నారు. ఆయా వార్డుల పరిధిలో సచివాలయం కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. నగరంలో విచ్చలవిడిగా బ్యానర్లు ఏర్పాటు చేయకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో అవకతవకలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిసిపి ఖాన్, ఏసిపి లు బాలాజి,మూర్తి, టిపిబిఓ లు మధుసూదన్, వంశీ, అన్ని సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# సుపారిపాలనలో తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం





**ఎమ్మెల్యే పులివర్తి నాని**

**రాష్టంలో ప్రవేశ పెట్టి పేదలను ఆదుకునే దిశ నిర్దేశం. ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు.**

**అభివృద్ధి మా కూటమి ప్రభుత్వం అజెండా.. తిరుపతి రూరల్ టిడిపి అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి**

తిరుపతి రూరల్, జూలై 04 (మనం న్యూస్) తిరుపతి రూరల్ మండలం, 3వ రోజు ఉమ్మడి మంగళం పంచాయతీలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే, ఎంపీ కు ఘనస్వాగతం పలికిన మహిళలు ,నాయకులు, కార్యకర్తలు. పంచాయతీలో ఇంటింటికి వెళ్లి సుపరిపాలన తొలి అడుగు మరియు తిరుపతి రూరల్ మండలంలో చేసిన అభివృద్ధి పనుల కరపత్రాలను పంచుతూ వివరించారు. ఎలక్షన్ సమయంలో హామీలు సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కటిని నెరవేస్తున్నామని ప్రజలకు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో గంజాయి , దోపిడీలు, దౌర్జన్యాలు ఎక్కువ... ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగుతుందని తెలిపారు. గతంలో రాత్రిపూట బయటకు పోవాలంటే గంజాయి యువత వలన భయపడే వాళ్ళం... ఇప్పుడు గుండెల మీద చేయి వేసుకొని దర్జాగా వెళ్తున్నాం అని ఎమ్మెల్యే, ఎంపీ కి తెలిపిన ప్రజలు. గత ప్రభుత్వంలో రేషన్ తీసుకోవాలంటే ఏదో ఒక మూల వాహనం పెడితే మూడు నాలుగు రోజులలో అక్కడికి వెళ్ళి తీసుకోవాలి... కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వం నిర్ణయించిన తారీకు వరకు రేషన్ తీసుకునే వెసులుబాటు ప్రజలకు కల్పించింది. పి 4 విధానాన్ని రాష్టంలో ప్రవేశ పెట్టి పేదలను ఆదుకునే దిశగా ముందుగు వెళ్తున్నది అని ప్రజలకు తెలియజేశారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పంచాయతీలోని ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ పంచాయతీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే. పంచాయతీలోని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ప్రజలకు తెలియాజేశారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని ప్రజలకు తెలిపినారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ వజ్ర వైష్ణవిగా అమ్మవారు అలరించిన సౌందర్యలహరి



చౌడేపల్లి జూలై 4 మనం న్యూస్: పుదిపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో వారాహి దేవి నవరాత్రులలో 9వ రోజున శ్రీ వజ్ర వైష్ణవిగా అమ్మవారు దర్శనమిచ్చారు ఆలయ అర్చకురాలు శ్రావణి ఉదయమే అమ్మవారికి పంచామృత అభిషేకాలు చేశారు అనంతరం రంగురంగు పూలతో అంగరంగ వైభవంగా అమ్మవారిని అలంకరించారు ఈ రోజున అమ్మవారిని దర్శించుకున్న వారికి ఆరోగ్యం,పరాక్రమం, కుండలిని జాగ్ర తం, భూ, గృహ సమస్య పరిష్కారం జరుగును అమ్మవారిని రామసముద్రం పుంగనూరు చౌడేపల్లి చుట్టుపక్కల గ్రామ ప్రజలు దర్శనం చేసుకుని ఎంతో ఆనందంగా సౌందర్యలహరి, లలితా సహస్రనామం పారాయణం చేశారు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈరోజు ఉభయదారులుగా పుంగనూరుకు చెందిన శ్రీనివాసులు ధర్మపత్ని యశోద, చౌడేపల్లి కి చెందిన వాసుదే వాసుదేవులు ధర్మపత్ని రమాదేవి, తెల్ల నీళ్లపల్లి చెందిన ఓబుల్ రెడ్డి ధర్మపత్ని మాలతి గా వ్యవహరించారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**అండగా ఉంటామని భరోసా ఇచ్చిన పెద్దిరెడ్డి**





సోమల జూలై04 మనం న్యూస్ : సోమల మండలంలో మృతి చెందిన వైకాపా నేతల కుటుంబాలను తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణలు శుక్రవారం పరామర్శించారు. వివరాల్లోకి వెళితే కందూరు కి చెందిన వైసీపీ కార్యకర్త రాజారెడ్డి తండ్రి సుబ్రహ్మణ్యం రెడ్డి అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి గారి పెద్దిరెడ్డి పార్టీ బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల వారి పల్లె రమణలు పరామర్శించారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అలాగే నెల్లిమంద పంచాయతీ నవాపేట కు చెందిన బాబాఖాన్ మరియు పెద్ద ఉప్పరపల్లె వైసీపీ నేత శేషాద్రి తల్లి ఇటీవల మృతి చెందారు. ఈ క్రమంలో బాధిత కుటుంబాల్ని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంగాధర్ రాయల్ పార్టీ యూత్ నియోజకవర్గ కన్వీనర్ కిరణ్ బీసీ సెల్ నియోజకవర్గ కన్వీనర్ లక్ష్మీపతి రెడ్డి నాయకులు గాలి సురేష్ రెడ్డి మల్లికార్జున రెడ్డి శీలం భాస్కర్ నాగభూషణ్ రెడ్డి రాజారెడ్డి వల్లిగట్ల సుబ్రహ్మణ్యం కందూరు భాష నాగేంద్ర రెడ్డి మాజీ సర్పంచ్ కృష్ణయ్య లక్ష్మీపతి గాలి భాస్కర ఆదం సాహెబ్ కృష్ణమ నాయుడు జిలాని భాష భాస్కర్ నాయుడు వినోద్ మనోజ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష రూ.6లక్షల జరిమానా

**తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి**



తిరుపతి క్రైమ్,జూలై 4,మనం న్యూస్: ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షల చొప్పున జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి శుక్రవారం తీర్పు నిచ్చారు. ఆర్ఎస్ఎఎస్టీఎఫ్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 23/2019 కేసులో ఈ ముద్దాయి అరెస్టయ్యారు. ఈ వ్యక్తి తమిళనాడుకు చెందిన వెల్లియన్ కాగా ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ నాగపట్ల బీట్, చామల రేంజి ప్రాంతంలో పట్టుబడ్డాడు. వీరి నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష తో పాటు రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు వీరిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులో అతి విలువైన సహజ సంపద అయిన ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమ ప్రవేశించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు అధికారులు తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని అభినందించారు.

## గిరిజన పెద్ద, రిటైర్డ్ పోస్ట్ మాన్ గాడ గంగయ్య కన్నుమూత





వాల్మీకిపురం, జూలై 4, మనం న్యూస్: వాల్మీకిపురానికి చెందిన గిరిజన పెద్ద, రిటైర్డ్ పోస్ట్మాన్ గాడ గంగయ్య (90) శుక్రవారం ఉదయం 5:30 గంటల సమయంలో గుండెపోటుతో మృతి చెందారు.వార్త తెలిసిన వెంటనే పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ చింతల శివానందరెడ్డి, పట్టణ ప్రముఖులు జెకె, నీళ్ల భాస్కర తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. గాడ గంగయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.గాడ గంగయ్య గారు 40 సంవత్సరాలపాటు భారత పోస్టల్ విభాగంలో టెలిగ్రాఫ్ మెసెంజర్, గ్రూప్-డి ఉద్యోగిగా, అనంతరం పోస్ట్మాన్‌గా నిస్వార్థ సేవలు అందించారు. వాయల్పాడు, కె.వి.పల్లి, మారెళ్ల, గ్యారంపల్లి, కలికిరి, పీలేరు, తిరుపతి తదితర ప్రాంతాల్లో ఆయన విధులు నిష్టగా నిర్వహించారు.ఆయన జీవితంలో సైకిల్ ప్రయాణాలు అధికంగా చేయడం వల్లే ఆరోగ్యంగా 90 ఏళ్ల వయస్సు వరకూ జీవించగలిగారు. పీలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గిరిజన సమాజంతో సుస్థిర సంబంధాలు ఏర్పరచుకుని, గిరిజన నాయకుడిగా విశిష్ట గుర్తింపు పొందారు.గాడ గంగయ్య కు నలుగురు సంతానం. వారికి ఉన్నత విద్య అందించి, సమాజంలో మంచి హోదాల్లో నిలిపారు. ఆయన భార్య 15 సంవత్సరాల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. చివరి కొడుకైన "మన్యం సింహం" సంపాదకులు, ప్రముఖ గిరిజన నాయకుడు జివి రమణ సంరక్షణలో గడుపుతున్నారు.గాడ గంగయ్య అంత్యక్రియలు శనివారం ఉదయం 10 గంటలకు వాల్మీకిపురం పట్టణం, తిరుపతి రోడ్డులోని వారి స్వగృహంలో నిర్వహించనున్నట్లు జివి రమణ స్థానిక మీడియాకు తెలిపారు.తండ్రి గాడ గంగయ్య సేవలు చిరస్మరణీయమైనవిగా నిలిచిపోతాయని, గిరిజన సమాజం ఆయన మరణాన్ని లోతుగా గమనించి తీవ్రంగా విచారం వ్యక్తం చేస్తోందని జివి రమణ పేర్కొన్నారు.



## పెద్ద ఉప్పర పల్లెలో డెంగ్యూ మాసోత్సవాలు

సోమల జూలై 4 మనం న్యూస్: సోమల మండలంలోని పెద్ద ఉప్పరపల్లి ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం డెంగ్యూ మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణాధికారి ఉదయభాస్కర్ మాట్లాడుతూ దోమలలో ఉన్న రకాలు వాటి వలన వచ్చే జ్వరాల గురించి వివరించారు. దోమల పుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలియజేశారు. దోమల ద్వారా వచ్చే డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా నివారణకు ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ దోమతెర వాడాలని ఫ్రిజ్, కూలర్లు తరచూ శుభ్రం చేసుకోవాలని సూచించారు. పేడ దిబ్బలు ఇంటి చుట్టూ ఉంటే అపరిశుభ్రమైన వాతావరణం ఏర్పడి జ్వరాలు రావడం ఖాయమని అన్నారు. ఇందుకోసం పేడ దిబ్బలను జనవాసాల దూరంగా ఉంచాలని తెలిపారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా గ్రామాలలో మలాథిన్ పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి బాలాజీ మరియు ప్రధానోపాధ్యాయులు లోకేశ్వరమ్మ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది సురేంద్రనాథ్ రెడ్డి చంద్రమ్మ హేమ శోభ అమరావతి మహబూబ్ జాన్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడు నెలలుగా చౌక దుకాణాలలో కందిపప్పు కట్





పాకాల,జూలై 4,మనం న్యూస్:పాకాల మండలంలో గత మూడు నెలల నుంచి చౌక దుకాణాల ద్వారా పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న రేషన్ సరఫరా లో కందిపప్పు ఇవ్వటం లేదు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చౌక డిపోల నుంచి రేషన్ పంపిణీ వ్యవస్థను జూన్ నెల మొదటి రోజు నుంచి మొదలు పెట్టినప్పటికి బియ్యము చక్కెర మాత్రమే ప్రస్తుతం పంపిణీ జరుగుతోంది. చౌక దుకాణాలలో బయోమెట్రిక్ వేసిన తర్వాత ఏ ఒక్క వినియోగదారికి కూడా బిల్ ఇవ్వడం లేదు. చక్కెరపై అదనపు బాదుడు మరియు తూనికలలో తేడా యదేచ్ఛగా కొనసాగుతోంది. దీనిపైన అధికారులు ఎవరు స్పందించకపోవడం బాధాకరం. ఆర్భాటపు ప్రకటనలు మాని ప్రజలకు నాణ్యమైన సరుకులు అందించడంలో చౌక దుకాణాలు విఫలమవుతున్నాయి అని ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఎప్పటికప్పుడు తూనికలను పర్యవేక్షిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు

## చెట్లను నాటండి.. ప్రకృతిని కాపాడండి.




తొట్టంబేడు జూలై 4, మనం న్యూస్, మండలంలోని పెద్ద కన్నలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు లత, దుర్గాప్రసాద్, నాగేశ్వర్ నాయక్, శివరంజని అభ్యర్థన మేరకు పాఠశాల ఆవరణలో సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 200 మొక్కలను శుక్రవారం నాటడం జరిగినది. వ్యవస్థాపకులు కేశవులు మాట్లాడుతూ"చెట్లంటే మన ఊపిరి మన ఊపిరికి స్వచ్ఛమైన ఆక్సి జన్ అందించాలి అంటే మొక్కలు చాలా అవసరం ..కావున మనం మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకుంటే ఈరోజు మీరు నాటిన మొక్కలే రేపు పెద్ద వృక్షంగా మారి ఎందరికో ఉపయోగపడతాయని ఆయన తెలియజేశారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ చదువుతోపాటు ప్రకృతి పరిరక్షణ కూడా నేర్చుకుంటే మీరు నిజమైన హీరోలవుతారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివరంజని, సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ సోల్జర్స్, లక్కీ, గుర్రప్ప, చెంగల్ రాయల్, హేమంత్,సుకుమార్, దేవ, లోకేష్, ఢిల్లీ, మౌళి, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## శ్రీ కాణిపాక వినాయక స్వామివారి హుండీ లెక్కింపు ద్వారా 22 రోజులకు రాబడిన ఆదాయం -1,68,18,705/- రూపాయలు.



చిత్తూరు జిల్లా/ కాణిపాకం మనం న్యూస్ జులై 4. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి హుండి లెక్కింపు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. దీని ద్వారా 22 రోజులకు గాను 1,68,18,705/ రూపాయలు, ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో పెంచల కిషోర్ తెలిపారు. బంగారం, 52గ్రాములు,వెండి,1.కిలో 4 గ్రాములు,గో సంరక్షణ హుండీ ద్వారా - 16,783/-రూపాయలు. నిత్య అన్నదానం హుండీ ద్వారా - 38,751/- రూపాయలు. ఫారిన్ కరెన్సీ యూఎస్ఏ - 980. డాలర్స్.సింగపూర్ -33. డాలర్స్ మలేషి యా - 64. రింగ్గిట్స్. యూఏఈ - 25.దిరామ్స్.కెనడా - 140. డాలర్స్. ఆస్ట్రేలియా - 75. డాలర్స్.ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెంచల కిషోర్ గారు తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నవారు డి.ఈ.ఓ సాగర్ బాబు, చిత్తూరు అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ, ఏఈఓలు ఎస్వికృష్ణారెడ్డి,రవీంద్రబాబు,హరిమాధవరెడ్డి, ధనంజయ, ప్రసాద్, ధనపాల్, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, పర్యవేక్షకులు కోదండపాణి, శ్రీధర్ బాబు, దేవస్థానం సిబ్బంది, సేవకులు, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో శాశ్వత దారి సౌకర్యం

**కొట్టే శివకుమార్,కూటమి శ్రేణులుతో కలిసి ప్రభుత్వ అధికారులతో మంతనాలు**

**పనులు వేగవంతం చేయాలని మెగా కంపెనీని ఆదేశించిన తహసీల్దార్ భాగ్యలక్ష్మి**



చిన్నగొట్టిగల్లు జూలై 4 మనం న్యూస్: మదనపల్లి నుండి తిరుపతికి వరకు జరుగుతున్న నేషనల్ హైవే రోడ్డు పనులుతో మార్గమధ్యమంలో ఉన్న చిన్నగొట్టిగల్లు ప్రజలకు సౌకర్యం లేని దారి సమస్యలు తలేత్తాయి. చిన్నగొట్టిగల్లు ప్రజలు స్థానిక కూటమి నాయకులుతో కలసి ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టి కి తీసుకెళ్లి దారి సౌకర్యాలు కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పులివర్తి నాని మెగా కంపెనీ అధికారులుతో సమస్యను పరిష్కరించేలా ప్రత్యామ్నయంగా దారి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. శుక్రవారం కొట్టే శివకుమార్ కూటమి శ్రేణులు కలిసి చిన్నగొట్టిగల్లు సమీపంలోఉన్న కల్వర్ట్ క్రింది భాగంలో దారి పనులు చేపట్టాలని తహసీల్దార్ భాగ్యలక్ష్మి ని కోరారు. వెంటనే కల్వర్ట్ ను సందర్శించిన తహసీల్దార్ భాగ్యలక్ష్మి మెగా కంపెనీ సిబ్బందికి సౌకర్య వంతమైన దారిని కల్పించేలా పనులు చేపట్టాలని ఆదేశించారు.

## స్విమ్స్ బ్లడ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో యల్.ఐ.సి ఆఫ్ ఇండియా, పుత్తూరు బ్రాంచ్ నందు నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతం





శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) బ్లడ్ సెంటర్ విభాగం ఆధ్వర్యంలో యల్.ఐ.సి ఆఫ్ ఇండియా, పుత్తూరు, తిరుపతి జిల్లా నందు 04.07.2025వ తేదిన శుక్రవారం ఉదయం 10 గం?లకు స్వచ్ఛంద రక్తదాన శిభిరంను విజయవంతంగా నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా? రామ్ గారు తెలియజేశారు.

తిరుపతి జిల్లా, పుత్తూరు యల్.ఐ.సి బ్రాంచ్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీ వెంకటముని గారి అభ్యర్ధన మేరకు నిర్వహించబడుతున్న ఈ రక్తదాన శిభిరంనకు పుత్తూరు పరిసర ప్రాంత ప్రజలు ఈ శిబిరానికి స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసినట్లు తెలిపారు.స్విమ్ బ్లడ్ సెంటర్ విభాగాధిపతి డా౹౹ శ్రీధర్ బాబు గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. బ్లడ్ బ్యాంక్ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొని 126 మందికి బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు నిర్వహించగా అందులో 116 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డా౹౹ ప్రవీణ్, డా౹౹ మేరి శశ్రావణీ, నర్సులు శ్రీమతి ఇందిరమ్మ, శ్రీమతి చంద్రకళ, టెక్నిషియన్లు యస్.రెడ్డి కుమారి, కె. శోభారాణి, ఎం. ఎస్. డబ్ల్యూ బి. శ్రీదేవి మరియు పుత్తూరు యల్.ఐ.సి బ్రాంచ్ మేనేజర్, సిబ్బంది తదితరలు పాల్గొని విజయవంతం చేసారు.

## గ్రామీణ మహిళలు పింక్ బస్ సేవలను సద్వినియోగం చేసుకోండి

**వైద్యాధికారి డాక్టర్ శివకృష్ణారెడ్డి**

**సోమసానిగుంట, పాలెంకోట గ్రామాల్లో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్**






తిరుపతి,: టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో పింక్ బస్సుల ద్వారా నిర్వహిస్తున్న ఉచిత స్క్రీనింగ్ కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని బంగారుపేట వైద్యాధికారి డాక్టర్ శివకృష్ణారెడ్డి కోరారు. వెంకటగిరి మండలం బంగారుపేట పిహెచ్ సి పరిధిలోని సోమసానిగుంట, పాలెంకోట గ్రామాల్లో శుక్రవారం ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. పింక్ బస్ క్యాంపులు జరిగే పిహెచ్సీలు- జులై 7న పుదిరాయదొరువు(చిన్నతోట), ఓజిలి.- జులై 8న తొట్టంబేడు, పెదపరియ.- జులై 10న అత్తివరం, వివి పాళెం.- జులై 11న చెంబేడు, పెళ్లకూరు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో వైద్యాధికారి డాక్టర్ జినీత, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ చైతన్య భాను, సర్పంచులు ఎస్.రాజేంద్ర, వై.వేణుగోపాల్ రెడ్డి, కార్యదర్శులు కె.రూప్ కుమార్, వెంకట్రామ, స్థానిక నాయకులు సుధాకర్, నరసింహులు, సిహెచ్ వోలు ఎం.పద్మావతి, డి.రాశి, ఏఎన్ఎం ఎల్.శోభన, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గం అభివృద్ధి పనులను స్వర్ణాంధ్ర విజన్ - 2047 ప్లాన్ లో పొందుపరచాలి

**అధికారులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**




సత్యవేదు, జులై 04,మనం న్యూస్: సత్యవేదు నియోజకవర్గం సమగ్రాభివృద్ధి చెందేలా అధికారులు విజన్ - ప్లాన్ తయారు చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అధికారులకు సూచించారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన సత్యవేదు ఎంపీడీఓ కార్యాలయంలో స్వర్ణాంధ్ర విజన్ - 2047 అమలులో భాగంగా సత్యవేదు నియోజకవర్గ విజన్ ఆక్షన్ ప్లాన్ పై ఏడు మండలాలకు చెందిన అధికారులతో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశం లో డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ తో కలిసి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందిస్తున్న విజన్ ప్లాన్ లో నియోజకవర్గంలో అసంపూర్తిగా దుస్థితిలో ఉన్న రోడ్లు, వంతెనలు, ప్రభుత్వ కార్యాలయాల భవనాలు, పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పన, సాగునీటి ప్రాజెక్టులు ఆధునికీకరణ, త్రాగునీటి పనులు, ఆసుపత్రుల్లో మెరుగైన వసతులు ఏర్పాటు, స్మశానాల మరమ్మత్తులు వంటి పనులతో పాటు ప్రజలకు అవసరమైన అన్నీ పనులను తప్పక పొందుపరచాలని అధికారులకు ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారు. ఈ పనులకు సంబందించిన సమగ్ర వివరాలు సేకరించి, స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు ద్వారా అభిప్రాయ సేకరణ చేసి ప్రతిపాదనలు రూపొందించాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని పనులు విజన్ - 2047 ద్వారా పొందుపరుస్తామన్నారు. ఇవి కాకుండా ఇంకా ఏమైనా కొత్త పనులు ఉంటే ఆయా ఎంపిడిఓ లకు తెలిపితే సాధ్యాసాధ్యాలను పరిశీలించి ప్లాన్ లో పొందుపరుస్తామని తెలిపారు. డ్వామా పీడీ వెల్లడించారు. అనంతరం నియోజకవర్గంలో సత్యవేదు మండలం 2594, బి ఎన్ కండ్రిగ మండలం 1692, కే వి బి పురం మండలం 2648, నాగలాపురం 1443, నారాయణవనం మండలం 858, పిచ్చాటూరు మండలం 1418, వరదయ్యపాలెం మండలం 2103 , ఏడు మండలాలు చేరి 12,756 బంగారు కుటుంబాలు, పి ఫోర్ పథకం అమలుపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో ఏడు మండలాలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమాలు... సిగలో నగలు వంటివి !

**క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్**

**కూటమి ఏడాది పాలనలో... తొలి మజలీ... అదుర్స్ అంటూ పలువురు కితాబు**



చిన్నగొట్టిగల్లు జూలై 4మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్ని ముఖానికి ధరించిన నగలు వంటివని క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్ అన్నారు. శుక్రవారం క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్ ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు ఏడాది పాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని స్థానిక పంచాయతీ లో ఇంటింటా నిర్వహించారు. ఈ సందర్బంగా కొట్టే శివకుమార్ మాట్లాడుతూ ఏడాది కాలంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు.

గత వైసిపి పాలనలో జరిగిన అన్యాయాన్ని ప్రజలు గుర్తించి కూటమి ప్రభుత్వానికి 164 స్థానాలు ఇచ్చారని, అందుకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందని,మంచి ప్రభుత్వంగా పేరు తెచ్చుకుంటున్నదన్నారు. చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 4000 పింఛను ఇవ్వడమే కాకుండా ఇచ్చిన హామీ మేరకు మరో 3000 కలిపి 7000 ఇవ్వడం జరిగిందన్నారు..అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఉద్యోగులకు ఒకటో తేదీని జీతాలు ఇవ్వడం అలాగే పరిశ్రమల ఏర్పాటుతో వేలాది మందికి ఉపాధి కల్పిస్తుందని, రాజధాని అమరావతి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు రూపాయలు 13000 ఇవ్వడం జరిగిందని,త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు ఇవ్వడం జరుగుతుందని,ఆగస్టు 15 నుంచి మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తారని,ఇంకా మరిన్నో కార్యక్రమాలను పేద ప్రజల కోసం అమలు చేస్తున్నారు.. దీన్ని గుర్తించి పని చేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు..ఈ కార్యక్రమంలో తెలియజేసిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రగిరిలో ఘనంగా జనహృదయనేత వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు

**రాధా మిత్ర మండలి ఆధ్వర్యంలో ఘనంగా... వంగవీటి మోహనరంగా 78వ జయంతి వేడుకలు**

**వంగవీటి రంగా చిత్రపటానికి నివాళు లర్పించిన రాధా రంగ మిత్రమండలి సభ్యులు**

**రంగా చేసిన సేవలు భవిష్యత్తు తరాలకు ఆదర్శప్రాయం...**



చంద్రగిరి జూలై 4 మనం న్యూస్ : పేద,బడుగు, బలహీన వర్గాల అండ...జనహృదయనేత స్వర్గీయ వంగవీటి మోహన రంగా అని రాధా రంగ మిత్రమండలి సభ్యులు రాజా రాయల్, బెల్లంకొండ రమేష్,గోపి రాయల్,నీలకంఠ రాయల్ అన్నారు. నేటితరం రాజకీయ నాయకులకు రంగా చూపిన మార్గాలు ఆదర్శప్రాయమన్నారు. రాధా రంగ మిత్రమండలి ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహనరంగా 78వ జయంతి వేడుకలను చంద్రగిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న టిడిపి గ్రామ కమిటీ ప్రెసిడెంట్ రాజరాయల్ బెల్లంకొండ రమేష్ గోపి రాయల్ నీలకంఠ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు,జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్,ఎజికే స్కూల్ సెంటర్, బేతవోలు సెంటర్ లోని చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద ఏర్పాటుచేసిన స్వర్గీయ రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం జయంతి కేక్ కట్ చేసి రాధా రంగ మిత్రమండలి సభ్యులకు తినిపించారు. ఈ సందర్భంగా రాజా రాయల్, బెల్లంకొండ రమేష్,గోపి రాయల్ మాట్లాడుతూ....పేద ప్రజల హక్కుల కోసం వంగవీటి మోహన రంగ చివరి శ్వాస వరకు కృషి చేశారని కొనియాడారు. కులమత వర్గాలకు అతీతంగా కష్టా ల్లో ఉన్న వారికి అపన్న హస్తం అందిస్తూ రంగా చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయన్నారు. నాటి రోజుల్లో స్వర్గీయ మోహన రంగా చేసిన మంచి పనులు భవిష్యత్తు తరాలకు కూడా ఆదర్శప్రా యమన్నారు. దశాబ్దాలు గడిచిన నేటికీ ప్రజల గుండెల్లో రంగ సజీవంగా ఉన్నారనడానికి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున జరుగుతున్న ఆయన జయంతి వేడుకలు నిదర్శమని వారు పేర్కొన్నారు. రంగా ఆశయాలకు అనుగుణంగా పేద వర్గాల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని.ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రాజులు, హరినాథ్,సుమంత్ రోహిత్, దశరథ,చక్రాల చిన్ని తేజ,ముని, మబ్బు మహేష్,నాని, అభి,చైతు మరియు రంగా అభిమానులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### చుడా చైర్మన్ కటారి హేమలత



ఎస్ఆర్ పురం జూలై 4 మనం న్యూస్.. ఎస్ఆర్ పురం మండలంలోని పుల్లూరు క్రాస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంతో మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని చూడ చైర్మన్ కటారి హేమలత అన్నారు శుక్రవారం ఎస్ఆర్ పురం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 23 పంచాయితీల కార్యకర్తలతో నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా చుడ చైర్మన్ కటారి హేమలత మాట్లాడుతూ 23 పంచాయితీల్లో కార్యకర్తలు నాయకుల సమన్వయముతోనే గ్రామ కమిటీ అధ్యక్షులను ప్రధాన కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది..వీరందరూ సమిష్టిగా పార్టీ బలోపేతానికి కలిసిమెలిసి కృషి చేయాలని వారికి తెలియజేశారు, పార్టీలో చిన్న చిన్న సమస్యలు ఉంటాయి అందరూ సర్దుకుని పోలని తెలిపారు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, రాజశేఖర్ నాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండయ్య , బాలాజీ నాయుడు మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు, బాబు నాయుడు, యువ నాయకుడు వంశీ, నిరంజన్ రెడ్డి, ఢిల్లీ, హేమాద్రి యాదవ్,నోమేష్, పైనేని మురళి,కే ఎం రవి, పైనేని ధనంజయ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు..

## మెదవాడ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

### మెదవాడ గ్రామస్తులు..



ఎస్ఆర్ పురం జులై 4 మనం న్యూస్.. మండలం లోని మెదవాడ దళితవాడ పక్కనే జంగాలపల్లి లో ఉన్న మామిడి జ్యూస్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే వ్యర్థాలను వ్యర్థపు నీరును అలాగే మామిడి ముట్లను మెదవాడ దళితవాడ పరిధిలో వ్యర్థాలను వదలడంతో గ్రామస్తులు దుర్వాసనతో దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నామని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ దృష్టికి గ్రామస్తులు తెలియజేయడంతో వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ థామస్ స్పందించి ఎస్ఆర్ పురం ఎంపీడీవో మోహన్ మురళి ఎస్ఆర్ పురం తాసిల్దార్ లోకనాథ పిళ్లై పంచాయితీ కార్యదర్శి వీఆర్వో ప్రభావతి సంఘటన స్థలాన్ని పరిశీలించారు ఇకపై ఇక్కడ వ్యర్థాలను వ్యర్థపు నీరు మామిడి ముట్లను ఇక్కడ వేయకూడదని వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది మళ్లీ ఇక్కడ వ్యర్థపునీరు వదిలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఫ్యాక్టరీ యజమానితో తెలియజేశారు మెదవాడసమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే డాక్టర్ తామస్ కు మెడవాడ గ్రామస్తులు ప్రతిజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమం లోని ఎంపీడీఓ మోహన్ మురళి, వీరోఓ ప్రభావతి, మాజీ సర్పంచ్ జాలంధర్ నాయూడు, బూత్ కన్వీనర్ ఢిల్లీ, తదితర నాయకులు పాల్గొన్నారు...

## డెంగ్యూ వ్యాధితో భయం వద్దు.. డాక్టర్ శ్రీ లక్ష్మి



రేణిగుంట జులై 4 మనం న్యూస్: డెంగ్యూ వ్యాధితో భయం వద్దు అని తారకరామా నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ రెడ్డివారి శ్రీ లక్ష్మి తెలియజేశారు. డెంగ్యూ వ్యాధి మాసో త్సవాలు సందర్భంగా కృష్ణాపురం స్కూల్ విద్యార్థులతో ర్యాలీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ ఏ. డి.స్. ఈజిప్ట్ దోమ పగటి పూట కుడితే ఈ వ్యాధి వస్తుంది అన్నారు.సాధారణంగా దోమ కాటుకు గురైన 2,7 రోజుల తర్వాత డెంగ్యూ వ్యాధి లక్షణాలు కనిపిస్తాయన్నారు. ఈ లక్షణాలు 7 ,10 రోజులు వరకు ఉంటాయన్నారు. డెంగ్యూ రాకుండా జాగ్రత్తలు పడడం ఉత్తమం. దోమలు కు ట్టు కుండా చూసుకుంటే డెంగ్యూ జ్వరం రాకుండా చూసుకోవచ్చు అని తెలియజేశారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలు డెంగు వ్యాధి లక్షణాలు జ్వరం వస్తుందన్నారు. కానీ అది వ్యక్తి నుండి వ్యక్తికి వ్యాపించదన్నారు. డెంగ్యూ జ్వరం తలనొప్పి , దద్దుర్లు, శరీరం అంతా నొప్పిని కలిగిస్తుందన్నారు.అలాగే క్రమం తప్పకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే పూల ,కుండీలు, డ్రమ్ములు, డబ్బాల్లో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని దోమల నివారణకు వేపాకు ఉపయోగించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం. రేవతి, ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో సత్తా చాటిన ఎంజీఎం స్కూల్ విద్యార్థిని




శ్రీకాళహస్తి, జులై 04,మనం న్యూస్: ఫిబ్రవరి 2025 లో జరిగిన ఎస్ ఓ ఎఫ్ ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్ లోఆరవ తరగతి సి. నైనిత 13,424 ఇంటర్నేషనల్ ర్యాంక్ 13424 సాధించింది. అంతేకాకుండా 625 స్టేట్ ర్యాంకును సొంతం చేసుకుంది. ఎస్ ఓ ఎఫ్ నుంచి విద్యార్థినికి సర్టిఫికెట్, మెడల్ ను అందజేశారు. విద్యార్థిని నైనతను ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ గుద్లూరు మయూర్ అభినందించారు. కార్యక్రమంలో ఎంజీఎం స్కూల్ హెడ్మాస్టర్ మునిరత్నం నాయుడు పాల్గొన్నారు.

## మంగళపురిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



శ్రీకాళహస్తి రూరల్, జులై 04,మనం న్యూస్. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మంగళపూరి, ముచ్చివోలు పంచాయతీ పరిధిలో టీడీపీ నేతలు పర్యటించి కూటమి ప్రభుత్వం పాలన,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్ధవంతమైన పాలన ప్రజలకు వివరించారు. ప్రజల వద్ద నుండి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు ర%శీ%గినేని చెంచయ్య నాయుడు, పాపిరెడ్డి, కామేష్ యాదవ్, సుబ్బారెడ్డి,కృష్ణయాదవ్, రవీంద్ర రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, రేవిల్ల రమేష్, సుభాషిణి,సుబ్రమణ్యం నాయుడు, కృష్ణారెడ్డి, నరసయ్య, రమేష్ నాయుడు,వెంకటయ్య,కృష్ణమనాయుడు,వెంకటసుబ్బరేడి, మల్లి, పెంచలరెడ్డ్,చలమారెడ్డి, నారాయణ, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనే పి4 లక్ష్యం

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ మౌర్య



పి4 విధానంతో 2029నాటికి తిరుపతి నియోజకవర్గంలో పేదరిక నిర్మూలన చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. 20 శాతంగా ఉన్న పేదలను 10 శాతం సంపన్నులు ఆదుకోవడానికి ముఖ్యమంత్రి తీసుకొచ్చిన గొప్ప విధానం పి4 అని ఆయన తెలిపారు. పి4 పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం సాయంత్రం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ కార్పోరేషన్ సమావేశ మందిరంలో సిఎం వీడియో కాన్ఫరెన్స్ కు ఎమెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ మౌర్య తో పాటు బంగారు కుటుంబ సభ్యులు, మార్గదర్శకులు హాజరైయ్యారు. పి4 లక్ష్యాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరించారు. ఆగస్టు 15 వ తేది నాటికి రాష్ట్రంలోని 15లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శకులు హ్యాండ్ హోల్ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను, ప్రజాప్రతినిధులను ఆయన ఆదేశించారు. కాగా తిరుపతిలో 6,379 మంది బంగారు కుటుంబాలను గుర్తించినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. వీరిని ఆదుకునేందుకు సుమారు ఏడు వందల మంది మార్గదర్శకులు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. మార్గదర్శకులను త్వరితగతిన గుర్తించాలని రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. మార్గదర్శకులు పేదలను ఏదో ఆదుకున్నాము అనే భావనతో కాకుండా బాధ్యతతో వ్యవహరించాలని ఆయన కోరారు. కమిషనర్ మౌర్య మాట్లాడుతూ మార్గదర్శకుల ఎంపికకు వార్డు కమిటీలు వేసి పదిహేను రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే బంగారు కుటుంబాలలో చేర్చే వాళ్ళు ఉంటే వెంటనే చెర్పించాలని ఆమె సూచించారు. ఎన్నికైన బంగారు కుటుంబ సభ్యుల కు ఎటువంటి సాయం కావాలనేది పది రోజుల్లో పూర్తి చేయాలని సిబ్బందిని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, ఉప కమిషనర్ అమరయ్య, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ ఖాన్, మార్గదర్శకులు, బంగారు కుటుంబం సభ్యులు,, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నియంత్రణే లక్ష్యం..ముంబై సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ లో ఆకస్మిక తనిఖీలు..



రాయచోటి జులై 04 మనం న్యూస్: జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు.ఈగల్, లోకల్ పోలీసు. జి.ఆర్.పి. మరియు ఆర్.పి.ఎఫ్ పోలీసులు సంయుక్తంగా తనిఖీల్లో పాల్గొన్నట్లుగా తెలిపిన అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు గంజాయి, మాదక ద్రవ్యాల గురించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబరు 1972కు అందించాలన్న జిల్లా ఎస్పీ రైళ్ళలో గంజాయి అక్రమ రవాణ నియంత్రణే లక్ష్యంగా ముంబై సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ లో లోకల్ పోలీసు జి.ఆర్.పి.,ఈగల్ మరియు ఆర్.పి.ఎఫ్ పోలీసులతో సంయుక్తంగా బృందాలను ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు తెలిపారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ - ఈగల్ ఐజి శ్రీ. ఆకే రవికృష్ణ గారి ఆదేశాలతో గంజాయి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు ఈగల్ లోకల్ పోలీసు గవర్నమెంట్ రైల్వే పోలీసు మరియు రైల్వే ప్రొటక్షన్ పోలీసులతో ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసి ముంబై సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ ట్రైన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు గంజాయి ప్రధానంగా ఒడిస్సా రాష్ట్రం నుండి ఇతర ప్రాంతాలకు ట్రెయిన్స్ ద్వారా అక్రమంగా రవాణ అవుతుందన్న సమాచారంతో ప్రత్యేకంగా ట్రెయిన్స్ ను లక్ష్యంగా చేసుకొని తనిఖీలు చేపట్టామన్నారు ఈ బృందం రైల్వే కోడూరు రైల్వే స్టేషనులో ఎక్కి రాజంపేట రైల్వే స్టేషన్ చేరుకొనేలోగా అన్ని భోగీల్లో క్షుణ్ణంగా నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో పాల్గొన్న పోలీసు సిబ్బందికి అధికారులకు ముందుగా ప్రయాణికులతోవ్యవహరించాల్సిన తీరు గురించి రాజంపేట ఎస్ఐ. యం.రామదాసు గ వారికి దిశా నిర్దేశం చేశారు ముంబై సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ లోని అన్ని భోగీల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టి బ్యాగులను లగేజ్, సూట్కేసులను నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహాయంతో క్షుణ్ణంగా పరిశీలించామన్నారు తనిఖీలో ఎటువంటి గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలు లభించలేదన్నారు. రాష్ట్రంలో గంజాయిని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రత్యేకంగా ఈగల్ టీమ్స్ ను నియమించిందన్నారు ఈగల్ టీమ్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజున వివిధ ట్రెయిన్స్ లో తనిఖీలు చేపట్టామన్నారు గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణ విక్రయాలు వినియోగం గురించి సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబరు 1972కు అందించాలని జిల్లా ఎస్పీ. విద్యాసాగర్ నాయుడు ప్రజలను కోరారు ఈ తనిఖీల్లో రాజంపేట ఎస్ఐ యం. రామదాసు పోలీస్ సిబ్బంది ఈగల్ టీం సిబ్బంది జీఆర్పి మరియు రైల్వే పోలీసులు, డాగ్ స్క్వాడ్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్ని అడ్డంకులు సృష్టించిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన కార్యక్రమం ఆగదు

### వైసిపి మహిళా నాయకురాలు పూతలపట్టు గౌహతి సుబ్బారెడ్డి




పూతలపట్టు జూలై 4 (మనం న్యూస్): ఎన్ని ఆటంకాలు సృష్టించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన కార్యక్రమం ఆగదని కార్యక్రమాన్ని విజయవంతం చేసి చూపిస్తామని వైఎస్ఆర్సిపి మహిళ నాయకురాలు పూతలపట్టు గౌహతి సుబ్బారెడ్డి శుక్రవారంఒక ప్రకటనలో తెలిపారు మామిడి రైతులకు మద్దతు ధర కల్పించాలంటూ ఈనెల 9, న పూతలపట్టు నియోజకవర్గం లోని బంగారుపాలెం మార్కెట్ యార్డ్ నందు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొంటారని ఆమె తెలిపారు జగన్మోహన్ రెడ్డి ఎక్కడికి వెళ్లిన ఆయన ప్రజా ధారణ చూసి ఓర్వలేక రాష్ట్ర ప్రభుత్వం ఆటంకాలు సృష్టిస్తుందన్నారు ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వంలో రైతులు మామిడికి మద్దతు ధరలో లేకపోవడంతో గుండెల బాధ కుంటున్నారన్నారు ఎప్పుడు లేని విధంగా రైతులు రోడ్డున పడ్డారన్నారు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి చివరికి మామిడికాయలు కోత దశకు వచ్చి గుజ్జు పరిశ్రమలకు తీసుకెళ్లడానికి కూడా పరిశ్రమల వాళ్ళు పరిమిట్ల ఇవ్వకపోవడంతో కొంతమంది రైతులు చేసేదిలేక మామిడి కాయలను రోడ్డు పక్కన తోసివేసి వెళ్ళిపోతున్నారన్నారు కొంతమంది రైతులు కోత కూలి కూడా రాకపోవడంతో కాయలు కోయకుండా మామిడి చెట్లలోనే వదిలేసినారు అది కాస్త పురుగులు పట్టి నేల రాలిపోతుంది అన్నారు మరి కొంతమంది రైతులు మామిడి చెట్లు నరికి వేసిన సంఘటన కూడా జరుగుతుందన్నారు నష్టపోయిన రైతులను పరామర్శించరటానికి అండగా నిలవడానికి వస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డిని కార్యక్రమాన్ని అడ్డుకోవడం కోసం తెలుగుదేశం ప్రభుత్వం చూస్తుందన్నారు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేయగానికి మనమందరం మామిడి పండించిన రైతులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి బంగారుపాలెం మార్కెట్ యార్డ్ వద్ద ఆయన సభను విజయవంతం చేసి నిరూపిద్దామని ఆమె పిలుపునిచ్చారు

## రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు ను మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ మున్సిపల్ చైర్మెన్ హాజీ సల్లాఉద్దీన్



రాయచోటి జులై 04 మనం న్యూస్: శుక్రవారం సాయంత్రం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో పవిత్రమైన హజ్ యాత్ర కు వెళ్లి వచ్చిన మాజీ మున్సిపల్ చైర్మెన్ హాజీ సల్లాఉద్దీన్ రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు ను మర్యాద పూర్వకంగా కలిసి ప్రసాదాలు అందజేశారు.

## బిజెపి నేత కె వెంకట ముని జన్మదిన వేడుకలు...



చంద్రగిరి జూలై 4 మనం న్యూస్ : భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వెంకట ముని జన్మదిన వేడుకలు ఘనంగా జరిగింది. శుక్రవారం బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా మరియు చంద్రగిరి నియోజవర్గ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పార్టీ కార్యాలయంలో కె వెంకట మునికి పుష్పగుచ్ఛం ఇచ్చి దుశ్శాలవతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా బిజెపి నాయకులు ఏర్పాటు భారీ కేకును కట్ చేసి పలువురికి పంచిపెట్టారు.ఈ క్రమంలో 58 సంవత్సరాలు పూర్తి అయి 59 వ సంవత్సరం లోకి అడుగు పెట్టారు. వారు ఇలా అనేక పుట్టినరోజులు జరుపుకోవాలని మరియు ఉన్నతమైన పదవులు అలంకరించాలని జిల్లా ఉపాధ్యక్షులు ఖాయం హరినాథ్ రెడ్డి అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ కుమార్ యాదవ్ , బిజెపి సీనియర్ నాయకులు సంగీతం దొరస్వామి, రూపేష్ కుమార్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి మునయ్య , మండల ప్రధాన కార్యదర్శి ఇందు శేఖర్, మండల వైస్ ప్రెసిడెంట్ టి ఏ ప్రసాద్ ,మోహన రాజులు, గోవింద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర ముఠా సభ్యులను అరెస్ట్

శ్రీకాళహస్తి, జులై 04,మనం న్యూస్. మహిళలను మోసం చేసి. బంగారు, నగదును దోచుకుంటున్న ఇద్దరు అంతర్ రాష్ట్ర దొంగలను టూ టౌన్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. గుజరాతి కిషన్ (24)శ్యామ్ లాల్ (30)వారికి సహకరిస్తున్న బాలుడిని అరెస్ట్ చేసినట్లు సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 11లక్షలు విలువ చేసే 114 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ది కలిగిస్తాం ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్: పిఎస్ మునిరత్నం







కుప్పం జూలై 4 మనం న్యూస్: సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలలో లబ్ధి కలిగిస్తామని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం తెలిపారు శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన 375 కొత్త పెన్షన్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు కుప్పం అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు కుప్పం ప్రాంత అభివృద్ధికి వేల కోట్లను రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు ప్రజలు కూడా అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు ప్రజలు ఆరోగ్యము ఆనందము సంపదతో ఉండాలనేది సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, కమిషనర్ శ్రీనివాసరాజు,కౌన్సిలర్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు రాజకుమార్ జనసేన అధ్యక్షులు , బిజెపి అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ స్థానిక నేతలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



శాంతిపురం మండలం జూలై 4 మనం న్యూస్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశానుసారం కుప్పం నియోజకవర్గ ఇంచార్జి ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పి ఎస్ మునిరత్నం, ప్రభుత్వ విప్ కడ పొలిటికల్ ఛైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ చొరవతో ఈరోజు శాంతిపురం మండలం మఠం పంచాయితీ కి చెందిన దేవమ్మ కు 426735/- రూపాయలు, కెనమకులపల్లి పంచాయితీ కి చెందిన మురళి 134460/- రూపాయలు,కడపల్లి పంచాయతీ చిలామాకులరాయి గ్రామానికి చెందిన హేమవతి 84463/- రూపాయలు , 64 పెద్దూరు కి చెందిన మంజునాథ్ భార్య స్వాతి 100983/- రూపాయలు మొత్తం 7 లక్షల 50 వేల రూపాయలు చెక్కులను శాంతిపురం మండల టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో భాదితులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ధన్యవాదాలు తెలిపి చంద్రబాబు నాయుడు మాకు చేసిన మేలును మా జీవితాంతం గుర్తుకు ఉంటామని వారికి రుణపడి ఉంటామని అన్నారు. ప్రజల తరపున నాయకులు కూడా ధన్యవాదాలు తెలిపారు.

## శాంతిపురం మండల పరిధిలో నూతన పెన్షన్లు పంపిణీ



శాంతిపురం మండలం జూలై 4 మనం న్యూస్: మండల పరిధిలోని పంచాయతీలో నూతనంగా అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు శుక్రవారం నాడు పలు పంచాయతీల పరిధిలో నూతన పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం లోని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పలాలు అందించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యొక్క లక్ష్యం అని టిడిపి నాయకులు అన్నారు.సంక్షేమ ప్రభుత్వాన్ని పదికాలాల పాటు ఇలాగే కొనసాగించేందుకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పంచాయతీ సర్పంచ్లు మరియు పలువురు వార్డు సభ్యులు పలువురు నేతలు,సచివాలయ సిబ్బంది మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.